జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం17 జూన్.2025

# పిఆర్పి బకాయిలపై వినతి పత్రం అందజేత

**జన సముద్రం న్యూస్ జైపూర్ 17:**
జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్, అధికారుల సంఘం ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ సిఎండి బలరాం కు సింగరేణి అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలపై వ్రాసిన వినతి పత్రాన్ని జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ డీజీఎం (పర్సనల్) డి . కిరణ్ బాబుకు సోమవారం రోజు న అందజేశారు, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ అధికారుల సంఘం బ్రాంచ్ ప్రెసిడెంట్ సముద్రాల శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి అధికారులకు రావాల్సిన పిఆర్పి బకాయిలకు సంబంధించిన వినతి పత్రాలు చాలాసార్లు సమర్పించిన సింగరేణి యాజమాన్యం ఇప్పటివరకు సమస్యను పరిష్కరించలేదని, పిఆర్పి బకాయిలను జూన్ 22లోపు చెల్లించాలని, కోల్ ఇండియా యాజమాన్ 2022-2023 పిఆర్పి బకాయిలను గత సంవత్సరం జూన్ లో చెల్లించారని 2023-2024 సంవత్సరం బకాయిలను ఈ నెల 25వ తేదీన చెల్లించబోతున్నారని, సింగరేణి సంస్థలో పనిచేస్తున్న అధికారుల పిఆర్పి బకాయిలు 2007 నుండి 14 వరకు పెండింగ్లో ఉన్నందున



తెలంగాణ హైకోర్టు వెంటనే చెల్లించాలని తీర్పు ఇచ్చిందని, అంతేకాకుండా అధికారుల బదిలీలు ప్రమోషన్ కి సంబంధించిన ఒక పారదర్శకత విధానాన్ని రూపొందించాలని, తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలతో ఎన్సి డబ్ల్యూఏ కార్మికుల పిల్లలు ఐటిఐ, ఐఐఎం లో సీటు పొందితే ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వడం, ఉచిత విద్యుత్ అందజేయడం
జరుగుతుందని అధికారుల పిల్లలకు ఇవ్వడం లేదని కాబట్టి ఇకనుండి సింగరేణి అధికారుల పిల్లలకు ఐఐటి, అయ్యయ్యో సీటు పొందుతే వారికి కూడా ఫీజు రీయింబర్స్మెంట్ ఉచిత విద్యుత్ సౌకర్యం సింగరేణి యాజమాన్యం కల్పించాలని, పి అర్ పి సమస్యలపై ఈనెల 17 నుండి 21 వరకు
1 1
ఏరియాలలోస్థానికఎమ్మెల్యేలు,శాసనమండలిసభ్యులు,పార్లమెంట్సభ్యులుకుసమస్యలుతెలియజేస్తామని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టికి తీసుకుపోతామని అప్పటికి సమస్య పరిష్కారం కాకుంటే జూన్ 23వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి సమస్య తెలియజేస్తామని, 24వ తేదీ న నల్ల బ్యాడ్జీలను ధరించడం, జూలై 1వ తేదీ నుండి రిలే నిరాహార దీక్షలు చేపట్టడం, జులై ఏడవ తేదీ నుండి వర్క్ టు రూల్ యాక్షన్ ఇప్పటికైనా యాజమాన్యం సింగరేణి అధికారుల సమస్యలపై సానుకూలంగా స్పందిస్తుందని ఆశిస్తున్నామని అన్నారు ,
ఈ కార్యక్రమంలో ఏజీఎం (ఫైనాన్స్) మురళీధర్, డీజీఎం (సివిల్) అజాజుల్ల ఖాన్, డీజీఎం (ఏ యు జి) లక్ష్మణ్, డీజీఎం మహేందర్, సీనియర్ పర్సనల్ మేనేజర్ ఠాకూర్ మోహన్ సింగ్, అధికారుల సంఘం బ్రాంచ్ సెక్రటరీ కే. సంతోష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ శివప్రసాద్ పాల్గొన్నారు

# విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు..!

**- ప్రజా ప్రభుత్వంలో ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యా బోధన**
**- ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు,పంపిణీ చేసిన ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి**

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా**
**(జూన్.17)జనసముద్రం న్యూస్**
ఉప్పల్గాంధీనగర్జిల్లాపరిషత్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేసిన ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి.
ఈ సందర్భంగా విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.
ఏదైనా సాధించాలనుకుంటే అది చదువుతో మాత్రమే సాధ్యమవుతుందన్నారు.ఉప్పల్ లోని గాంధీనగర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలను సోమవారం పంపిణీ చేసి మాట్లాడారు.అదేవిధంగా పాఠశాలకు ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేసిన ఉపాధ్యాయులకు మరియు సహకరించిన తల్లిదండ్రులను ఉప్పల్ కార్పొరేటర్రజిత పరమేశ్వర్ రెడ్డి అభినందించారు




.గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించి సర్వనాశనం చేసిందని,ఈ సందర్భంగా కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు.
పాఠశాల తరగతి గదులు తెరుచుకోకముందే విద్యార్థులుచదువుకునేపాఠ్యపుస్తకాలు,నోట్పుస్తకాలు ,దుస్తులను పాఠశాలకు చేరాయన్నారు. విద్యపై కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెట్టిన ప్రత్యేక దృష్టికి నిదర్శనమన్నారు.
ఉప్పల్ లో పేద విద్యార్థులకు భవిష్యత్తు తరాలకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా అందరి సహాయ సహకారాలతో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా మౌలిక వసతులు అందుతున్నాయని అన్నారు.
ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు భోజనం,విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులను తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.రానున్న కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లోనే పోటీతత్వం ఉంటుందని ప్రైవేటు బదులను ప్రైవేటు పాఠశాలల వైపు కన్నెత్తి చూడకుండా ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులు రావాలని సూచించారు.మన ఉప్పల్ ప్రభుత్వ పాఠశాలకు రూ.2కోట్ల రూపాయలు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.
ఈకార్యక్రమంలోస్కూల్ప్రధానఉపాధ్యాయుడుపూస అశోక్,సీనియర్ఉపాధ్యాయుడుపున్నశ్రీనివాస్,డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్,లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవి రెడ్డి,సల్ల ప్రభాకర్రెడ్డి,ప్రేమ్,అలుగుల అనిల్ కుమార్,అల్వాల్ భాస్కర్,జనగాంరామ కృష్ణ,నాగారంవెంకటేష్,కుశంగులసతీష్ముదిరాజ్,వెంకటేష్సెట్,ప్రశాంత్ రెడ్డి,బజార్నవీన్గౌడ్,బొడిగె మల్లేష్,మోహన్,వంశిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్యాల గ్రామపంచాయతీ పరిధిలోని ఎల్లీ నగర్ గ్రామంలో చేపట్టిన భూభారతి కార్యక్రమం విజయవంతమైనది

**జనసముద్రం న్యూస్ రిపోర్టర్ చెన్నారం మండలం :**
మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని మల్లెల గ్రామపంచాయతీ పరిధిలో గల అల్లినగర గ్రామంలో నేడు చేపట్టిన భూభారతి కార్యక్రమం విజయవంతమైందని డిప్యూటీ తాసిల్దార్ రామ్మోహన్ తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ మలయాళ గ్రామపంచాయతీ పరిధిలోగల దొంగ పెళ్లి గ్రామం నుండి మొదట పిటిషన్ గా వచ్చిన పట్టేపు మైసవ్వ వైఫ్ ఆఫ్ భీమయ్యతో మొదలైన కరోకోమం విజయవంతమైందని తెలిపారు అనంతరం మల్యాల గ్రామపంచాయతీలో గల దొంగ పెళ్లి నగర్ పైడిపల్లి బొమ్మెన గ్రామానికి




చెందిన వారందరూ వారి వారి భూ సమస్యలపై దరఖాస్తులు చేసుకున్నామని ఇంతకుముందు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ ఇలాంటి కార్యక్రమాలు ఎన్నడు చేపట్టకుండా అడవిలో ఉండే మారుమూల గిరిన ప్రాంతాలకు అన్యాయం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇలాంటి భూభారతి కార్యక్రమాలు తెచ్చి గిరిజన ప్రాంతాలకు ఎంతో మేలు జరిగేలా చూస్తారని మేము అనుకుంటున్నామని ఆయా గ్రామ పంచాయతీ గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు ఈ యొక్క కార్యక్రమంలో జన్నారం మండల రెవెన్యూ అధికారి ఆర్ఐ గంగరాజు మరియు అశోక్ అల్లి నగర్ కారోబార్ కృష్ణ తో పాటు మల్యాల గ్రామపంచాయతీ ప్రజలు పాల్గొన్నారు

# సూపర్ సిక్స్ లోని ప్రతి పథకాన్ని అమలు చేస్తాం

**-ప్రభుత్వం చేసే మంచిని ప్రక్కతోవ పట్టించేందుకు ప్రతిపక్షం పనిచేస్తోంది**
**- ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం అమలు చేశాం.. తల్లుల ముఖాల్లో సంతోషాన్ని నింపాం**
**- ఈ పథకంపై అసత్య ఆరోపణలు చేస్తే.. మంత్రి లోకేష్ ఛాలెంజ్ విసిరారు.. ప్రతిపక్షం తోక ముడిచింది**
**- మీడియా సమావేశంలో టిడిపి ఫ్లోర్ లీడర్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు**

**జనసముద్రంన్యూస్, జూన్ 17, నర్సరావుపేట**
ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ లోని ప్రతి పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని.. టిడిపి ఫ్లోర్ లీడర్, నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. ప్రభుత్వం చేసే ప్రతి మంచి కార్యక్రమాన్ని ప్రక్కతోవ పట్టించేందుకు ప్రతిపక్షం పనిచేస్తూ..
తమ అక్కసుని వెళ్లగక్కుతుందని, దీన్ని ప్రజలు




కూడా గమనిస్తున్నారని, ఎన్ని అసత్య ఆరోపణలు చేసినా తిప్పి కొట్టడానికి పాలక పక్షం సిద్ధంగా ఉందని ఎంపీ స్పష్టం చేశారు. నరసరావుపేటలోని, కలెక్టరేట్లో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం పారదర్శకంగా తల్లికి వందనం పథకాన్ని అమలు చేసిందని, కుటుంబంలో అర్హులైన ప్రతి పిల్లవానికి రూ. 13,000/- చొప్పున అందించామని తెలిపారు. మరో 2000 రూపాయలు.. స్కూల్ మెయిన్ టెన్స్ కోసం తీసుకొని వాటిని విద్యార్థుల పైనే ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఈ పథకంపై ప్రతిపక్షం విషం చిమ్ముతూ.. చేసిన ఆరోపణలకు మంత్రి నారా లోకేష్ చేసిన చాలెంజ్ ను నిరూపించుకోలేక తోకముడిచారని విమర్శించారు. తల్లికి వందనం పథకం అమలుతో రాష్ట్రంలోని తల్లులందరు సంతోషంగా ఉన్నారని, అలాగే అన్నదాత సుఖీభవ పథకం నిధులు కూడా సమయానికి ఇచ్చేస్తామని తెలిపారు. పొగాకు విషయంలో అమ్మకం జరగలేదంటూ అలజడులు సృష్టించారని.. కేవలం అవినీతి ఆరోపణలు చేయడం గందరగోళ వాతావరణం సృష్టించడమే ప్రతిపక్షాలఏజెండాగామారిపోయిందనివిమర్శించారు . కేంద్రమంత్రి పీయూష్ గోయల్ కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ని కలిసారని, ప్రజలకుమేలుచేయడమేతమ లక్ష్యమని పేర్కొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో మొక్కలు నాటిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, జూన్ 17, మాచర్ల**
వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మాచర్ల పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రాంగణంలోవిద్యార్థులతోకలిసిమాచర్లశాసనసభ్యుల ు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, మాచర్ల పట్టణ బిజెపి అధ్యక్షులు ఓర్సు క్రాంతి కుమార్, వజ్రం నాయక్ మరియు పలువురుటీడీపీనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.






# అమరవాది గ్రామంలో రైతు భరోసా కార్యక్రమం

**జనసముద్రం రామకృష్ణాపూర్ జూన్ 17**
అమరవాది గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలనలో భాగంగా భూభారతి రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించడం జరిగినది.కార్యక్రమ ఇంచార్జ్ ఎమ్మార్వో సతీష్ గ్రామ ప్రజలను ఉద్దేశించి గ్రామంలో ఉన్న భూ సమస్యలపై సానుకూలంగా స్పందించి వీలైనంత తొందరగా పలు సమస్యలు తీరుస్తారని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది.
భూ సమస్యలపై గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున దరఖాస్తులు చేసుకోవడం జరిగింది.



ఈ కార్యక్రమంలో బత్తుల వేణు,దాంక రమేష్,రోడ్డ రమేష్, క్యాతం పురుషోత్తం, గురజాల సత్తయ్య, రోడ్డ మల్లేష్,గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

# హన్మకొండ జిల్లా నూతన కలెక్టర్ స్నేహ శబరిష్ ..
## పుష్పగుచ్చం అందజేసిన టి.ఆర్. ఆర్. ఎస్ నేతలు.



**జనసముద్రం న్యూస్ 17 ఎల్కతుర్తి మండలం.**
హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన స్నేహ శబరిష్ ను కలెక్టరేట్ లో సోమవారం తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు, ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు చౌల రామారావు, ఎల్కతుర్తి మండల ప్రధానకార్యదర్శికోదాటి రామారావు, మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ కు పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు
ప్రజల అధికారిగా హనుమకొండ జిల్లా ప్రజానీకానికి కలెక్టర్ స్నేహ చక్కటి సేవలు అందించాలని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# రైతు నేస్తం కార్యక్రమం ప్రారంభోత్సవం





**జనసముద్రం న్యూస్ భీమారం జూన్ 17:**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1031 రైతు వేదికల్లో రైతు-నేస్తం వీడియో కాన్ఫరెన్స్ సిస్టం తెలంగాణ ను సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించారు, భీమారం మండల కేంద్రంలోని రైతు వేదిక లో భీమారం మండల రైతులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన సందేశాన్ని వీక్షించారు, ఈకార్యక్రమంలోమండల వ్యవసాయ అధికారి సుధాకర్, ఎంపీఓ సతీష్ రెడ్డి, ఎస్సై కె. శ్వేత, వ్యవసాయ విస్తీర్ణ అధికారి అరుణ్ కుమార్, పాల్గొన్నారు

# జన్నారం మండలంలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు






**ఖానాపూర్ నియోజక వర్గం**
**జూన్ 17 (జనసముద్రం న్యూస్)**
ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండలంలో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు అభిమానులు
వెడ్మ బొజ్జు పటేల్ జన్మదిన వేడుకలను ఘనంగా జన్నారం మండల కాంగ్రెస్ శాఖ ఆధ్వర్యంలో ఆర్ ఆర్ ఎస్ బంకెట్ హాల్లో మండల అధ్యక్షుడు ముజఫర్ అలీ ఖాన్ నిర్వహించారు. సోమవారం ఆ పార్టీ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేశారు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పాలు అందచేసి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జుపటేల్ంకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.
ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అత్యున్నత పదవులు పొందాలని వారు కోరుకుంటున్నట్టు అన్నారు.
ఈ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యూత్ కార్యకర్తలు ఎన్ ఎస్ యూ ఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అగ్ర నేతల చిత్రపటాలకు పాలాభిషేకం

**జనసముద్రం న్యూస్ భీమారం జూన్ 17:**
తెలంగాణ ప్రభుత్వం నూతనంగా చేపట్టిన మంత్రివర్గ విస్తరణలోచెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామికి మంత్రిగా అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలకు సోమవారం రోజు న భీమారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొక్కుల నరేష్, భూనేని సుధాకర్, వేల్పుల శ్రీనివాస్, భానోత్ విజయ్, సూరం శ్యామ్ సుందర్ రెడ్డి, తోట శ్రీరాములు, జనగామ తిరుపతి,



దుర్గం సంపత్, కోట రమేష్, మహిళ నాయకురాలు రమాదేవి పాల్గొన్నారు

# ప్రజాసేవలో వార్డ్ అసిస్టెంట్ యజ్ఞేశ్వర ప్రసాద్
## ప్రతి నెల జీతం నుండి 20 శాతం ప్రజాసేవకు






**జనసముద్రం న్యూస్ రామకృష్ణాపూర్ జూన్ 17**
రామకృష్ణాపూర్ లోని సింగరేణి ఏరియా ఆసుపత్రి నందు వార్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న కొండముంజయజ్ఞేశ్వర ప్రసాద్ గత 30 సంవత్సరాలుగా ఎన్నో సామూహిక, సాంస్కృతిక,సేవా రంగాల్లో తన వంతు సహాయాలను అందిస్తూ అనేక కార్యక్రమాలకు సహాయంగా ప్రతినెల జీవితంలో సుమారు 20 శాతం జీతాన్ని సేవా దృక్పథంతో వివిధ కార్యక్రమాలకు అందించడం జరుగుతుంది.
అందుకుగాను వివిధ రంగాల్లో సేవాపురస్కారాలుఅందుకోవడం జరిగింది,
తనుచేస్తున్నసేవా కార్యక్రమాలకు గుర్తించి డాక్టరేట్ పురస్కారాన్ని అందుకున్నారు.
అనాథలకు, బాలికలకు,వృద్ధుల సంక్షేమానికి వివిధ చారిటబుల్ ట్రస్ట్ లకు ఎంతగానో సహాయం చేయడం జరిగింది.
ఈ సందర్భంగా యజ్ఞేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ కష్టం విలువ తెలిసిన వ్యక్తిగా ఎదుటి వారికి సహాయాన్ని చేయడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని,భవిష్యత్తు లో పిల్లలకు మంచి అలవాట్లు వాళ్లకి మంచి నడవడికని అందిస్తుందని,సేవ చేయడంలో ఉన్న తృప్తి నాకు ఎందులో కనిపించలేదని వారు తెలిపారు.